తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08




## మైనార్టీల కొత్త పథకానికి 150 కోట్లు కేటాయించాలి

- తెలంగాణ ముస్లిం సంఘాల జె ఏ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 20(జనం సాక్షి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ముస్లిం మైనార్టీలకు ప్రకటించిన ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన మరియు రేవంతన్న కా సహారా ముస్లిం నోమ్ కే లియే ఈ రెండు పథకాలకు కేవలం 30 కోట్లు కేటాయించడం సరైనది కాదు. కనీసం 150 కోట్లు కేటాయించాల్సిన పథకాలు ఇవి. 30 కోట్ల వల్ల ఒక్కొక్క నియోజక వర్గానికి రెండు పథకాలకు కలిపి 30-40 మందికి మాత్రమే లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుంది. 150 కోట్లు కేటాయిస్తే కనీసం నియోజక వర్గానికి150-200వందల మందికైనా లాభం చేకూర్చే అవకాశం ఉంటుంది. మహిళలకు ఇచ్చే పథకం మంచిదే. కానీ,ఎక్కువ బడ్జెట్ కేటాయిస్తేనే మహిళలకు న్యాయం చేసినట్లు అవుతుంది. దూదేకుల, ఫకీర్ వర్గాలకు బైక్ కోసం లక్ష రూపాయలు ఇవ్వడం సరైనది కాదు. ఒక లక్ష రూపాయలు వాళ్లకు నేరుగా అందించడం ద్వారా వారికి ఇష్టమైన వ్యాపారం చేసుకునే అవకాశం ఉంటుంది. లేదా ప్రస్తుతం నడుపుకుంటున్న వ్యాపారం అభివృద్ధి కోసం పనికొ స్తుంది. ఈ రోజుల్లో ప్రతి వ్యక్తికి బైక్ లాంటివి ఉన్నాయి. మళ్లీ అదనంగా మోపెడ్ ఇవ్వడం వల్ల వాళ్ల జీవితాల్లో పెద్దగా అభివృద్ధి జరగదు. అదనపు ఖర్చు తప్ప. ప్రభుత్వం మరోసారి పునర్ పరిశీలించి ఈ పథకాలకు కనీసం 150 కోట్లు కేటాయించాలి. ఈ పథకాన్ని కూడా గతంలో యువకు లకు లక్ష రూపాయలు ఇస్తామని అప్లికేషన్లు తీసుకొని, గోల్ మాల్ చేసే విధంగా కాకుండా, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ పథకాల ద్వారా మైనార్టీలకు త్వరలో రుణాలు అందించినప్పుడే వాళ్లకు లబ్ధి జరుగుతుంది. పథకాలకు డబ్బులు కేటాయిం చడం కాదు, బడ్జెట్ రిలీజ్ చేసి,వాటిని సరైన లబ్ధిదా రులకు అందించడం మంచిది. లేనియెడల స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ గానే ఈ పథకాలు కూడా మిగిలిపోయే అవకాశం ఉంటుంది.



# నేటి నుంచి పూల సంబరం!

## ఎంగిలి పూల బతుకమ్మతో పండుగ ప్రారంభం

- అతివల అస్తిత్వానికి అద్దం బతుకమ్మ
- ఉట్టి పడనున్న తెలంగాణ సంప్రదాయం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు నేటి (ఆదివారం)నుండి ప్రారంభం కానున్నాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. మొదటిరోజు ఎంగిలి పూలతో మొదలు కానున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఈ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరుపుకోనున్నారు. బతుకమ్మ సంబురాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు ప్రతిరోజూ ఒక రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు. చివరిరోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు. ఆ రోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు. తొమ్మిది రోజుల్లో రోజుకో పేరుతో ఈ బతుకమ్మను పూజించడం విశేషంగా చెప్పుకుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం అశ్వీయుజ మాసంలో శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమావాస్య తిథి నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో పండుగ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 21 నుండి 30వరకు ఈ బతుకమ్మ వేడుకలను తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. చివరి రోజున సద్దుల బతుకమ్మతో ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.



### ఒక్కోరోజు.. ఒక్కో బతుకమ్మ..

1) ఎంగిలి పూల బతుకమ్మ: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

2) అటుకుల బతుకమ్మ : మిగతా 12లో..

## ప్రణాళికాబద్ధంగా విద్యాబోధనపై దృష్టి సారించాలి

- అన్ని కళాశాలల ప్రిన్స్ పాల్ లతో కలెక్టర్ సమావేశం

**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించి మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశం లో డీఐఈవో గణేష్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా ,విద్యా బోధన పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష ,అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ప్రతి కళాశాలలో వారం వారం స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ



తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆన్నారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ తేలిపారు.ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలకు సంబందించిన ప్రిన్సిపల్స్ వారి వారి కాలేజి లో విద్యార్థుల సంఖ్య, గైర్హాజర్, ఎంతమంది అడ్మిషన్ తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకొని, విద్యార్థులు కళాశాలలకు రాకపోతే హోమ్ విసిట్ చేయాలనీ, ప్రతీ రోజూ స్టడీ అవర్స్ ఏ, బీ, సీ, డీ గ్రూపు లుగా ఏర్పాటు చేసి ప్రతిభావంతులు గా తీర్చిదిద్దాలని ఆన్నారు.

## గిరిజనులకు ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అధికారులు పనిచేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో..



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులు జిల్లా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గుగులోత్ దేశీరామ్ నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి పథకానికి సంబంధించి జిల్లా కేంద్రంలోని ఐడిఓపి మహబూబాబాద్ లో మూడు రోజులు నిర్వహించడం జరిగింది. చివరి రోజు శిక్షణ కార్యక్రమన్ని ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పథకాలన్నీ క్షేత్రస్థాయిలో గిరిజన ఆదివాసీలకు వాటి ఫలితాలు అందేలా ప్రతి ఒక్క అధికారి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఆది కర్మ యోగిల పనిచేయాలని అన్నారు జిల్లా పరిషత్ సీఈఓ పురుషోత్తం మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గూడలను అభివృద్ధి బాటలో నడపాలి గిరిజన ప్రజల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు, బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ బ్లాక్ లెవల్ ట్రైనర్స్ లకు ఆది కర్మ యోగి ఉద్దేశించి గిరిజన సంక్షేమ అధికారీ దేశీ రామ్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులసమన్వయంతో ఈనెల 22,23, తేదీలలో గ్రామస్థాయి ట్రైనర్లకు శిక్షణ అందించబదుతుందని ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు వాటి యొక్క ప్రతిఫలాలను అందేలా తగు చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ ఏటిడిఓ ఆర్.బాస్కర్ రావు డీపీఎం ఎ.శ్రీకాంత్, సీడీపీఓ నిలోఫర్ అజ్మీ ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ రావు డాక్టర్ చటర్జీ నాగరాజు బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బందులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు బంగారు, వెండి పతకాలు ప్రదానం




**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఈ నెల జి, డబ్ల్యూ యమ్. సి. ఇండోర్ స్టేడియం, వరంగల్ జిల్లా లో, హన్మకొండ కిక్ బాక్సింగ్ అసోషియేషన్ ఆద్వర్యంలో ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ (ఉమెన్స్ సిటి లిగ్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు గాను 18 జిల్లాల నుండి 370 హాజరు అయినారు. ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ స్కూల్, కరిమాబాద్ విద్యార్థిని విద్యార్థులకు పాయింట్ ఫైట్ విభాగంలో, లైయిట్ కాంటాక్ట్ ఫైట్ విభాగంలో,మ్యూసికల్ కటా స్ విభాగంలో బంగారు , వెండి కాంస్య పథకాలు సాదించడం జరిగినది.విరిలో1. ఈ.ఆశ్రిత2. యమ్. నిత్య, 3. యం.డి. సోనమ్, 4. యండి. సనమ్ 5. ఇ. హిమ తెజశ్రీవెండి పథకాలు6. జి. మైతిలి, 7.టి. భవ్య, 8.టి. మాలవిక 9. ఏ.చందన 10. ఆర్. దిక్షిత కాంస్య పథకాలు సాదించినారు.వీరిని కివి పబ్లిక్ స్కూల్, కరిమాబాద్ ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదెవర ప్రవీణ్ కుమార్, లు కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ. రణదీప్, జి.వైష్ణవి పి. దేవాదాసు లు అబినందిచారు కివి పబ్లిక్ స్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, తెలియజేసారు.

## తాడిచర్ల శ్రీ వాగ్దేవి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**మల్హర్,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని శ్రీ వాగ్దేవి విద్యాలయం లో శనివారం రోజున పాఠశాల కరాస్పండెంట్ రాజకుమార్, బూడిద సదానందం ఆధ్వర్యంలో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు వైభవంగా జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెన్నెల మండలంలో స్వచ్ఛతా హీ సేవా

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా కల్పించారు. పాఠశాల విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

- జిల్లా వైద్య అధికారి సాంబశివరావు

**నర్సంపేట సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమ మేరకు విచ్చేసి స్ఫూర్తి కార్యక్రమం గురించి ఈ విధముగా మాట్లాడినారు . పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము. అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని అన్నారు . విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తేలుసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించి నారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యా



ర్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహా లు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్,ప్రాథమిక ఆరోగ్య కేద్రం బానోజీపేట డాక్టర్ అరుణ్ చంద్ర , ఎంఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్, అందులో ప్రభుత్వ కళాశా ల ప్రిన్సిపాల్, నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభ్యాస స్కూల్‌లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** శనివారం రోజున స్థానిక గణేష్ నగర్ లోని అభ్యాస స్కూల్ లో పాఠశాల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ చేతుల మీదుగా తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మండల శిరీష అధ్యక్షతనలో చిన్నారులను ఉద్దేశించి బతుకమ్మ పండుగ తెలంగాణ కు పెట్టింది పేరు అని, ఆడపడుచుల ఆనందాల పండుగ అని అందరూ దేవతలు పువ్వులను తమ వద్దకు తెచ్చుకుంటే ఈ బతుకమ్మ తల్లి మాత్రం దేశంలో దొరికే తీరొక్క పూలతో పూజింప బడుతుందని, బతుకమ్మ పేర్చడం ఒక కళ ఏ పువ్వును ఎలా అమర్చాలి పరీక్ష గా ఉంటుందని అన్నారు. తంగేడు, గునుగు, కట్ల పూలతో బతుకమ్మ ను పేర్చారు.రేహమత్ మేడం మాట్లాడుతూ ఆడబిడ్డల పండుగ చిన్నారుల ముఖం లో సంతోషాలు తీరొక్క పులాలాగ సంతోషంగా ఉండాలని అన్నారు.విద్యార్థులు పేర్చిన బతుకమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. డీ జె సౌండ్ మధ్యల తెలంగాణ బతుకమ్మ పాటలతో పాటు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకర్షణీయం మహిళా ఉపాద్యాయురాళ్ళు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఆకర్షణీయం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆలోసింప చేసేలా ఉన్నాయి అన్నారు.అనంతరం సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులకు, ఉత్తమ బతుకమ్మ పేర్చిన చిన్నారులకు బహుమతులు అందించడం జరిగింది.





# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో శనివారం బీజేపీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ ఉత్సవాల్లో భాగంగా షంషీర్ నగర్ లో స్వచ్ఛభారత్ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, మాజీ ఎమ్మెల్యే అమిరాజుల శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో షంషీనగర్ పట్టణ ఆసుపత్రి లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ హాస్పి టల్స్ చుట్టుపక్కల చాలా చెట్లు, చెత్త ఉండడంవల్ల పాములు, తేళ్లు దోమలు, కీటకా లు ఎక్కువైపోతున్నాయని, ఇక్కడికి వచ్చిన పేషంట్లకు ఆరోగ్యం మెరుగుపడడం కంటే కొత్త ఆరోగ్య సమస్యలు వచ్చే విధంగా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ హాస్పిటల్ పరిసరాలలో శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఎమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటి కృష్ణ, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పుల మోహన్, సీనియర్ నాయకులు మాసు రజిని, దూది ప్రకాష్, గోమాస కమల, కల్లప ల్లి నవీన్, ఆకుల శంకర్, పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, బాసబోయిన యుగేం దర్, ఎర్రోజు శ్రీనివాస్, తోటపల్లి ఓం సాయి, షేక్ గౌస్ బాబా, కోదాటి కళావతి, పుల్ల ప్రశాంత్, హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలల్లో
# బతుకమ్మ సంబరాలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం లోని అన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగ సంబరాలను ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాల పండుగలను నిర్వహించుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు.

**- బతుకమ్మ ఆటపాటల వేడుక.**

అనంతరం పిల్లల చేత రంగురంగుల తీరొక్క పూలను తెప్పించి పాఠశాల ఆవరణంలో పెద్ద ముత్తయిదుల చేత బతుకమ్మలను పేర్చి, కుంకుమ పసుపులతో గౌరమ్మను పెట్టి, పూజ చేసిన అనంతరం బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అంబరాన్నంటిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకెనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల, ఉపాధ్యాయులు జ్యోతి కుదురుపాక, విద్యార్థుల తల్లిదండ్రులు కే వెంకటమ్మ, పి అనూష, బానమ్మ, సత్యమ్మ, వైద్య సిబ్బంది తిరుమల, పుష్పలతా, అంగన్వాడీ టీచర్స్ డి సత్యమ్మ, వరలక్ష్మి, ఎస్‌పద్మ, ఎన్ శంకరమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముల్కనూర్ బతుకమ్మ బండ వద్ద ఏర్పాట్లపై ఎస్సై పరిశీలన



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో రాబోయే బతుకమ్మ,దసరా ఉత్సవాల నేపథ్యంలో బతుకమ్మ బండ వద్ద పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ తో కలిసిశనివారం బతుకమ్మఉత్సవాల ఏర్పాట్లను ఎస్సై రాజు పరిశీలించారు.పాత శివాలయం సమీపంలోని పోచమ్మ గుడి,అలాగే మాజీ ఎమ్మెల్యే అనిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఇంటి వద్ద బొడ్రాయి వద్ద నిర్వహించబోయే బతుకమ్మ వేడుకల దృష్ట్యా ఈ తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు పంచాయతీ కార్యదర్శితో సమావేశమై మాట్లాడారు. పండుగకు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు యువతు లుహాజరు కాబో తున్నందున తాగునీటి సౌకర్యం విద్యుత్ వెలుగులు శుభ్రత, భద్రతా చర్యలు వంటి అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు.ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందంగా జర పుకోవడానికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని పంచా యతీ కార్యదర్శికి చేప్పారు. అదేవిధంగా,బతుకమ్మ సంద ర్భంగా పోలీసులు ప్రత్యేక భద్రతా ప్రణాళికలు అమలు చేయనున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, పోలీసులు శోభన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు చేసిన ఎస్ఐ సాయికిరణ్

**మద్యం తాగి వాహనం నడిపిన వారిపై చట్టరీత్య చర్యలు తప్పనిసరి**



**కడెం: సెప్టెంబర్ 20(జనం సాక్షి)** శనివారం రోజున కడెం మండల కేంద్రంలో ఎస్సై సాయి కిరణ్ వాహన తనిఖీలు ఉమ్మరం చేశారు. మద్యం తాగి వాహనం నడిపితే చట్టరిత్య చర్యలు తప్పనిసరి అని అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రెస్ మీట్ తో మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో చాలామంది మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వల్ల చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల మీద మరియు బహిరంగ ప్రదేశాల్లో చాలామంది మద్యం సేవిస్తున్నారని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పనిసరి అనిహెచ్చరించారు.మైనర్లకు ఎవరు కూడా వాహనాలు ఇవ్వవద్దని, ఇచ్చిన యాజమాన్యంపై కేసు నమోదు చేయబడతారని అన్నారు. రాత్రి 10 దాటిన తర్వాత రోడ్లపై ఎవరు కూడా తిరగవద్దని ముఖ్యంగా గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని ఎవరు కూడా మత్తుకు బానిసలు కావద్దని అన్నారు. ఎవరు కూడా మత్తుకు బానిసలు కావద్దని యువకులు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యం వైపు అడుగులేస్తూ పట్టుదలతో వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకున్న లేదా అమ్మిన పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని మత్తు పదార్థాల నియంత్రణకు ప్రజలకు పోలీసులకు మధ్య సమన్వయం ఉండాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ సాయికిరణ్ తెలిపాడు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన

## కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 20 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్ .పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ అతి పేద కుటుంబం అయిన రమేష్ కుటుంభానికి ఇంతకుముందు కూడా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి తనవంతుగా ఆర్థిక సాయం అందించాడు. మాలాంటి ఎన్నో పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్నందుకు మా కులస్తుల తరపున శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు చెవుల నరసయ్య. జవాజి నర్సింలు.బందెల లక్ష్మి పతి.వంగపల్లి అశోక్. చెవుల కుమారస్వామి. జవ్వాజి ఆదినారాయణ. చెవుల ప్రశాంత్. గునుగంటి అశోక్. చెవుల నాగరాజు. చెవుల ప్రవీణ్. శంకరయ్య.చెవుల బాలకిషన్. మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు. బింగి భరత్.ఎంటె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వర్క్ షాప్ పేరుతో ఉపాధ్యాయులను వేధిస్తే సహించేది లేదు

**శాయంపేట ,సెప్టెంబర్ 20 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెప్టెంబర్ 21 తేదీ నుండి అక్టోబర్ 3 వరకు రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిన విషయం విదితమే. కానీ జిల్లాలో ఉన్న కొన్ని ప్రయివేట్ పాఠశాలలు, వర్క్ షాప్, ట్రైనింగ్ పేరు తో సెలవుల్లో ఉపాధ్యాయలను స్కూల్ కు రమ్మని ఆదేశాలు జారీ చేసిన, మానసికంగా వేధించినా, ఎలాంటి తరగతులు నిర్వహించినా సహించేది లేదని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా చంద్రగిరి సునిల్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లో బతుకమ్మ పండుగ చాలా ప్రాముఖ్యత సంతరించుకున్న పండుగ, రాష్ట్ర ప్రభుతం సెలవుల పైన స్పష్టమైనా జీ వో లు విడుదల చేసినప్పటికి, అవసరం ఉన్నా, లేకున్నా, రక రకాల కారణాలు చెప్పి, మహిళా ఉపాధ్యాయులను, సెలవుల రోజున పని చేయించుకోవడం, స్కూల్కు వస్తేనే జీతాలు ఇస్తాం, లేకుంటే ఉద్యోగం నుండి అకారణంగా తొలగిస్తాం అని యాజమాన్యాలు బెదిరింపు చర్యలకు దిగు తున్నారు.సెలవులు రాగానే కుటుంబ సభ్యుల తో దూరంగా ఉన్న,వేరే ఊర్లకు వెళ్లాల్సిన ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున జిల్లా విద్యా శాఖ అధికారులు ఈ విషయం మీద, అన్ని పాఠశాలలకు కట్టుదిట్టమైన ఆదేశాలు ఇవ్వాలని సునిల్ కుమార్ కోరారు. ఎక్కడైనా ప్రైవేట్ టీచర్లను స్కూల్ కి రమ్మన్నా, ఇబ్బంది పెట్టినట్లు మా దృష్టి కి వస్తే, ఆయా పాఠశాల ముందు ధర్నా కు దిగి, ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేసి, కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆయా పాఠశాల గుర్తింపు ను రద్దు చేసే వరకు ఊరుకునేది లేదని అయన స్పష్టం చేసారు. సమావేశం లో టీపీటీఎఫ్ నాయకులు రవి, సూర్యచంద్ర, అశోక్,అనిల్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అరవింద పబ్లిక్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ప్రకృతిలో దొరికే పువ్వులను పూజించే పండుగ తెలంగాణలో మాత్రమే జరుపుకుంటామని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. ప్రకృతిలో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగ. ఇది ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మొదలు తొమ్మిది రోజుల పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని భావిస్తారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అందులో గౌరీదేవిని అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ తొమ్మిదో రోజున బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పార్వతి దేవిని ఆశీర్వాదం కోరడం ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడమని తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఒకచోట పెట్టి వాటి చుట్టూ చప్పట్లు కోలలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, ఎ సుష్మిత, ఎం రమ్య, పి స్రవంతి, అఫ్రీన్, జి బాలప్రభ, కె గౌతమి, జి నాశ్రీ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గంగ నీళ్ల జాతరకు ఏర్పాట్లు సన్నద్ధం చేయాలి



**సారంగాపూర్,సెప్టెంబర్20( జనం సాక్షి)** సెప్టెంబర్ 27, 28 తేదీలలో అడెల్లి పోచమ్మ గంగ నీళ్ల జాతరను పురస్కరించుకొని శనివారం ప్రత్యేక సమావేశం ఆలయ కమిటీ ఏర్పరిచారు. నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ యం. కృష్ణ అడెల్లి పోచమ్మ ఆలయంలో దేవాలయ కమిటీ ఇతర శాఖల అధికారులతో, గ్రామస్తులతో మాట్లాడారు.అన్ని శాఖల సమన్వ యంతో, అందరి సహకారంతో జాతర ను విజయవతం చేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరుపున గౌరవ నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఐపీఎస్, ఏ ఎస్ పి నిర్మల్ రాజేష్ మీనా ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలియచేసారు..గంగ నీళ్ల జాతర రోజున అమ్మవారి ఆభరణాలు ఊరేగింపు వెళ్ళు మార్గంలో అడెల్లి నుండి దిల్వారపూర్ సంఖ్వి గ్రామం వరకు తనిఖీ చేసి సారంగాపూర్, దిల్వారపూర్ ఎస్సై తగు సూచనలు ఇచ్చారు.. ఈ సమావేశంలో సారంగాపూర్ ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు,, ఎంపీఓ అజీజ్ ఖన్ , ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్, దేవాలయ ఈవో రమేష్, అడెల్లి దేవాలయ చైర్మన్, పాలక వర్గం, మండల నుండి వచ్చిన గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్పీఆర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ



**జనగామ ప్రతినిధి, సెప్టెం బర్ 20(జనం సాక్షి):** స్థానిక ఎస్పీఆర్ పాఠశాలలో ముందస్తు బతు కమ్మ పండుగ చాలా ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపా ధ్యాయులు పాల్గొని వివిధ పోటీలలో భాగంగా వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేశారు. బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను పాఠశాల కరస్పాండెంట్ కీర్తి వీరేందర్ పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# పేదోని ఆపదకు అండగా నిలుద్దాం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 20, (జనంసాక్షి)** పేదోని ఆపదకు అండగా నిలుద్దామని నెన్నెల కోవిడ్ వాలంటీర్స్ సమన్వయ కర్త భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లి కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామానికి చెందిన లింగంపల్లి అంకయ్య గుండె, కిడ్నీ, ఊపిరి తిత్తుల సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అనారోగ్యం తీవ్రత మరణం అంచుల వరకు చేరిందని, ఆపరేషన్ చేసి చికిత్స అందించేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో పేద కుటుంబం దిక్కుతోచని దీన స్థితిలో ఉందని అన్నారు. వైద్యఖర్చులకు లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో అంత భరించే స్థోమత లేక ఆసుపత్రి నుంచి ఇంటికి వెనుదిరిగారని తెలిపారు. వైద్య చికిత్స నిమిత్తం సాయం కోసం అర్థిస్తున్నారు. పేదోని ఆపదకు ప్రతి ఒక్కరు చేతనైన సాయం చేసి కుటుంబ పెద్ద ప్రాణాలను కాపాడాలని బీద కుటుంబం దీనంగా వేడుకుంటుంది. అంకయ్యకు ఆదుకోవాలనుకునే వారు భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లి 9948107847 కు తమ విరాళాలు అందించాలని కోరుతున్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**ముధోల్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంతో పాటు పలు పాఠశాలల్లో శనివారం బతుకమ్మను పురస్కరించుకొని తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణలలో బతుకమ్మ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముధోల్ లోని శ్రీ అక్షర, రవీంద్ర, లిటిల్ ఫ్లవర్, శిశు మందిర్ అలాగే ఎడ్మిడ్ లోని ఫ్యూచర్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల దుస్తులను ధరించి బతుకమ్మ ,డీజే పాటలకు నృత్యాలు చేస్తూ కోలాటలాడారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర సంప్రదాయాన్ని గౌరవిస్తూ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా బతకమ్మ వేడుకలను పాఠశాలలు నిర్వహించడం జరిగిందని, విద్యార్థులకు అన్ని పండుగలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల తరఫునుంచి ప్రజలందరికీ ముందస్తుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర పాఠశాల డైరెక్టర్ సుభాష్, ప్రిన్సిపల్ సాయికుమార్, రవీంద్ర పాఠశాల ప్రిన్సిపల్ ఆసం వార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, లిటిల్ ఫ్లవర్ ప్రిన్సిపల్ ముజీబ్ ఖాన్, ఫ్యూచర్ కాన్సెప్ట్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, విద్యార్థులు, విద్యార్థినులు, పోషకులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే, చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**బూటకపు హామీలతో అధికా రంలోకి వచ్చి అన్నంపెట్టే రైతన్న లను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఛీ కొడుతు న్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శు క్రవా రం నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన రైతు కళ్యాణపు రాజమొగిలి(రవి) యూరియా కోసం వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనగా తీవ్రగాయాలపాలై హనుమకొండలోని ప్రయివేటు హాస్పిటల్లలో చికిత్స పొందుతున్న ఆయనను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా రవి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని విమర్శించారు.పులిగిల్ల గ్రామానికి చెందిన రైతులకు వరికోలు గ్రామంలో టోకెన్లు ఇవ్వడమేంటి,అక్కడ టోకెన్ తీసుకొని పరకాలలో సొసైటీలో యూరియా ఇవ్వడమేంటని ప్రశ్నించారు.రైతులకు కావాల్సిన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచిన ఘనత కేసిఆర్ గారిదన్నారు.రైతులెవరూ అధైర్య పడొద్దని, ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి యూరియా తెచ్చుకుందామని అన్నారు.మీకు అండగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందని అన్నారు.పరకాల ఆర్టీసీ డీఎం,అగ్రికల్చర్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రమాదంలో కాలువిరిగిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, పులిగిల్ల మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం కిట్ల పంపిణీ

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20 జనం సాక్షి**టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా శనివారం నాడు లక్షెట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో క్షయ వ్యాధిగ్రస్తులకు 10 మందికి పౌష్టికాహారం కిట్లను మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి, డీసీసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీహెచ్ సీ సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ. .. శనివారం నాడు లక్షెట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రారంభించిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ విరాళంగా అందజేసిన 70 పౌష్టికాహారం కిట్ల ను 10మందికి అందజేశామని మరో 60 కిట్ల ను ఎంపిక చేసినవారికి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ , డీసీహెచ్ కోటేశ్వర్ , డిపిసి సురేందర్ , టీబీ సూపర్ వైజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం రోజున ఆత్మకూరు మండల గ్రామంలో నీరుకుళ్ళ, పెంచికల్ పేట్, కామారం, పెద్దాపూర్, అక్కంపేట, చౌళ్ళపెల్లి పలు గ్రామాలలో వికలాంగులకు 6000, చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయల పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా శనివారం రోజు ఆత్మకూరు మండలం పరిధిలోని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/- ఇతర ఆసరా పెన్షన్స్ 4000/- తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000 /- లు వెంటనే ఇవ్వాలి హామీ ఇచ్చిన తేదీ నుండి బకా యిలతో సహా చెల్లించాలి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నా కొత్త పెన్షన్ దారులందరికి దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భక్తి చేయాలి. ఆర్టీసీ వ్యాపార సముదాయంలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లో, కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయాల కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మం డల అధ్య క్షులు అర్షం చిరంజీవి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ, పెద్దాపురం వికలాంగుల గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దుజ్ రాజమౌళి, అక్కంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు సిలువేరు రాజయ్య, పెద్దాపురం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్కటి అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలు



**నర్సంపేట సెప్టెంబర్ 20( జనం సాక్షి)** దసరా సెలవులను పురస్కరించుకొని ఒక రోజు ముందుగానే విజ్ డమ్ హైస్కూల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బాలికలు అందంగా అలంకరించుకొని, బతుకమ్మలతో పాఠశాలకు వచ్చి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులచే ఆడిపాడడం మధురానుభూతిని కలిగించిందని తెలిపారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు మన జీవన విధానంలో ఒక భాగమని, పూలను దేవతలుగా కొలిచే సంస్కృతి మన భారతీయులదని, మన సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించుకో వాల్సిన బాధ్యత మనపైనే ఉందని, విద్యార్థులంతా నైతిక విలువలను పాటిస్తూ సంప్రదాయాలను గౌరవించాలని, తద్వారా మన భారతీయ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. బతుకమ్మ పండుగ అనేది మహిళలకు అత్యంత గౌరవ చిహ్నమని, మనమందరం కలిసిమెలిసి సఖ్యతగా ఉండి తెలంగాణ అభివృద్ధికై పాటుపడాలని, మహి ళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమకున్న అవకాశాలను వినియోగిం చుకుంటూ ప్రగతి పథం వైపు పయనించాలని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ పేర్కొన్నారు. బతుకమ్మ విశిష్టత గురించి తెలుగు ఉపాధ్యాయులు రాము, స్వామి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, అకాడమిక్ ఇన్చార్జి హారిక, వీరభద్రయ్య, భద్రయ్య, కుమారస్వామి, ప్రశాంత్ కుమార్, ఇలియాస్, రాము, మంజుల, ఫర్జాన, శివరాజ్, రఘుపతి రెడ్డి, రాజు, హరీష్ రవీందర్,రాజేష్, అరుణ, మంజుల, శ్రీలత, ఫర్జాన, సరితారాణి, దివ్య, మాధవి లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## రిలయన్స్ స్మార్ట్ పాయింట్ మోసం చేయడంపై కోర్టు అసహనం

### పరిహారం చెల్లించాలని తీర్పు

### వినియోగదారుడికి ఊరట



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ శివారులో గల రిలయన్స్ కంపెనీకి చెందిన స్మార్ట్ పాయింట్ ఘరానా మోసంపై వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టు అసహనం వ్యక్తం చేసింది. పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుతో వినియోగదారుడు తడుక సుధాకర్ కు కొంత ఊరట లభించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ కు చెందిన తడుక సుధాకర్ అనే కొనుగోలుదారుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ లో గల రిలయన్స్ స్మార్ట్ పాయింట్ లో గత ఫిబ్రవరి నెలలో సరుకులు కొనుగోలు చేయగా, వస్తువుల బిల్లులో అదనంగా రూ. 1285లు వేసినట్లు గుర్తించడం జరిగింది. ఈ విషయమై స్మార్ట్ పాయింట్ మేనేజర్ ను, సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదు. వెంటనే వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ సిరంగి గోవర్ధన్ కు ఫిర్యాదు చేయగా, స్మార్ట్ పాయింట్ కు వచ్చి తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా బిల్లులో ఉన్న రైస్ బ్యాగ్ కొనుగోలు దారునికి అప్పగించినట్లుగా లేదు. దీనిపై కొనుగోలుదారుడు అడ్వకేట్ చిర్రా రాధాకృష్ణ ను సంప్రదించి వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టులో కేసు వేయడం జరిగింది. అడ్వకేట్ చిర్రా రాధాకృష్ణ కొనుగోలు దారుని తరుపున వాదనలు వినిపించగా వాదనలు విన్న వినియోగదారుల ఫోరం కోర్టు శుక్రవారం పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. రిలయన్స్ స్మార్ట్ పాయింట్ కొనుగోలుదారులను మోసం చేయకూడదని చెప్పి, ఫిర్యాదుదారునికి ఇవ్వాల్సిన రూ. 1,285లతో పాటు మానసిక వేదనకు పరిహారంగా రూ. 5వేలు, ఖర్చుల నిమిత్తం . రూ. 2వేలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు తీర్పుతో వినియోగదారుడు తడుక సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

# విజయ ఉన్నత పాఠశాలలో

## బతుకమ్మ సంబరాలు



**నిర్మల్రూ రల్, సెప్టెంబర్20 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని విజయ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తంగేడు గునుగు, ఇతర అందమైన పూలతో బతుకమ్మలని పేర్చారు. ఈ సందర్భం గా పూజా కార్యక్రమం నిర్వహించి, బతుకమ్మ విశిష్టతను పాఠశాల ఉపాధ్యక్షురాలు అంబారా ణి వివరించారు. దసరా నవరాత్రుల్లో తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో అమ్మవారిని పూజిస్తారని, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎటువంటి ఆడంబరాలకు పోకుండా అందరూ కలిసి చేసే పండుగ బతుకమ్మ అని తెలిపారు. ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ సంస్కృతిని తెలియజేసే గొప్ప పండుగ అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల కోలాటం , బతుకమ్మ ఆట, పాటలు కన్నుల పండుగగా అందరి ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎ. భూమయ్య, కోశాధికారి ఆడెపు సుధాకర్, సలహాదారులు, విజయలక్ష్మి, కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వశిష్ట హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్20,(జనంసాక్షి):** స్థానిక వశిష్ట హైస్కూల్ ఆదర్శ్ నగర్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగ జరుపుకు న్నా రు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలాగా విద్యార్థిని విద్యా ర్థులు ఉపాధ్యాయులు కోలాలు వేస్తూ నృత్యాలు చేస్తూ పండగ వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పాఠశల ఛైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన రాష్టంలో బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను , ప్రాముఖ్య తను గురించి వివరించారు. ఈ కార్యక్రామ ంలో పాఠశాల ప్రి న్సిపాల్ గొల్ల పల్లి మాధవి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలల్లో ముందస్తు

## బతుకమ్మ వేడుకలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** పట్టణంలోని సెయింట్ జోసెఫ్స్, తవక్కల్, సెయింట్ జాన్స్, ఎస్ఆర్కే పాఠశాలల్లో యాజమాన్యం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఉపాధ్యాయురాల్లు, విద్యార్థినిలు, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాలు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు, దేవి నవరాత్రుల విశిష్టతను ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. తవక్కల్ పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు పట్టణ ఎస్సై రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో సెయింట్ జోసెఫ్స్ పాఠశాల కరస్పాండెంట్ ఈదూనూరి సారంగరావు, తవక్కల్ పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ అజీజ్, సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నాల సుమన్, ఎస్ఆర్కే పాఠశాల ప్రిన్సిపాల్ పెద్దపల్లి ఉప్పలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి



**సారంగాపూర్, సెప్టెంబర్20 (జనంసాక్షి):** శుక్రవారం రాత్రి సారంగాపూర్ మండలం సాయినగర్ తండా కి చెందిన రాథోడ్ లాలు(36) కుటుంబ కలహా లతో మనస్తాపం చెంది గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు కలరు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## వింధ్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**సారంగాపూర్, సెప్టెంబర్20 (జనంసాక్షి):** స్థానిక సారంగాపూర్ మండలంలోని వింధ్య స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్ ఆకుల రమేష్ మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకమని అని అన్నారు. విద్యార్థులు సహజ సిద్ధమైన పూలచే బతుకమ్మను పేర్చి పాటలు పాడుకుంటూ నృత్యాలు చేస్తూ బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ ,శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య,పల్లవి, మంజుల,శ్రేని, స్రవంతి, సులోచన , సంధ్యారాణి , గౌతమి, సోని,అక్షయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**సారంగాపూర్,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణలో ఈనెల 21 తేదీ నుండి బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సారంగపూర్ మండల ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ పుష్పాలతో బతుకమ్మను పేర్చారు. సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడు నృత్యాలతో సందడి చేశారు.

## నాయక్ పోడు కాలనీ పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండలంలోని నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. శనివారం ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో భక్తితో కొలిచే వేడుక బతుకమ్మ అని తెలంగాణ విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అని వివరించారు. చిన్నారులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ, విద్యార్థిని, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలకు,గర్భిణీ,బాలింతలకు

## పౌష్టికాహారం అందించాలి

**- అంగన్వాడీ సూపర్వైజర్ విజయ కుమారి**

**గూడూరు,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** పిల్లలకు, గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సూపర్వైజర్ విజయ కుమారి అన్నారు. శనివారం గూడూరు మండలంలోని గోవిందాపురం సెక్టార్ పరిధిలోని దుబ్బగూడెం అంగన్వాడి సెంటర్ లో పోషకాహార, మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోషకాహార మాసోత్సవంలో భాగంగా సూపర్వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ పిల్లలకు,గర్భిణిలకు, బాలింతలకు పాలు,గుడ్లు, ఆకుకూరలతో,తల్లులు,పిల్లలు,బాలింతలు, పౌష్టికాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తిరుపతమ్మ, ఆశ,జయమ్మ, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# విజయ హై స్కూల్‌లో ముందస్తు

## బతుకమ్మ సంబరాలు




**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్20,(జనంసాక్షి):** పట్టణంలోని స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులు తంగేడు గునుగు ఇతరాత్రా అందమైన పూలతో బతుకమ్మలని పేర్చారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించి, బతుకమ్మ యొక్క విశిష్టతను పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అంబారాణి తెలు పుతూ, ఈ దసరా నవరాత్రుల్లో తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా గౌరీ దేవిని పూజిస్తారని, చిన్న పెద్ద తేడా లేకుండా ఆడంబరాలకు పోకుండా అంద రూ కలిసి కలుపుకొని చేసే పండుగ బతుకమ్మ అని , ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ సంస్కృతిని తెలియజేసే గొప్ప పండుగ అని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల కోలాటం , బతుకమ్మ ఆట-పాటలు కన్నుల పండుగగా చూపరులను ఆకట్టుకున్నాయి . ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అయ్యన్న గారి భూమయ్య , అంబారాణి , ట్రెజరర్ ఆడెపు సుధాకర్ , సిరం విజయలక్ష్మి, కరస్పాండెంట్ మంచిరాల ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయినులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామివారి వారకల్యాణము వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ గ్రామా లనుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజ శేఖర్, గణగోని రమేశ్, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చ కుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నడికూడ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండలం లోని కంఠాత్మకూర్ గ్రామంలో శనివారం రోజున మండల ప్రత్యేక అధికారి బక్కి నవీన్ కుమార్ ,ఎంపీడీవో గజ్జెల విమల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. "డ్రై డే " సందర్భంగా గ్రామంలో దోమలు తయారు కాకుండా నీళ్ళు నిలిచిన ప్రాంతాలలో ఆశ వర్కర్ లచే దోమల మందు,బ్లీచింగ్ చల్లడం జరిగింది. సీజనల్ వ్యాధుల వారిన పడకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వీటిని నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి హాజరై, బతుకమ్మ పండుగ వేడుకలను ప్రారంభించారు . విద్యార్థులు ఉపాధ్యాయణి, ఉపాధ్యాయులు తో కలిసి బతుకమ్మ విద్యార్థులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తయారు చేసి, సాంప్రదాయ నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. పర్సనల్ మేనేజర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది అని . ఈ పండుగలో మహిళలు బాలికలు పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి, గౌరమ్మను పూజిసారాని . బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుంది అన్నారు . ఇలాంటి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు కూడా అందించాలని , ఈ పండుగ తెలంగాణలోని సామాజిక సామరస్యాన్ని, సంస్కృతిని ప్రతిభీం బిస్తుంధాన్నారు . ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు సి. హెచ్ జాన్సీరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు సిబ్బంధి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**తొర్రూరు, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** తొర్రూర్ మండలం లోని అమ్మపురం గ్రామంలో గౌరవనీయులు ప్రధానమంత్రి జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా ఈరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శ్రీరాముల వారి టెంపుల్ ని పరిశుభ్రంగా చేసుటకు రూరల్ అధ్యక్షులు గట్టు రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేయ డం జరుగుతుందని దీనిలో భాగంగానే ఈ రోజు స్వచ్ఛ భారత్ చేపట్టడం జరిగిం ది అని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిగా స్వచ్ఛ భారత్ పథకం ద్వారా ధేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం జరిగింది అని,స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తమ ఆరోగ్యాన్ని రక్షించేందుకు చైతన్య వంతంగా ఉపయోగించుకుంటున్నారు అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం భారత్ లో స్వచ్ఛ భారత్ అమలు తర్వాత పారిశుద్య చర్యల వల్ల అనేక అంటురోగాలు, విషజ్వరాలు చాలా తగ్గిపోయిందని నివేదిక అందించిందని తెలిపారు .ఈకార్యక్రమంలో తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు పైండ్ల రాజేష్ జిల్లా నాయకులు బొచ్చు సురేష్ , మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సిరిపాటి విశాల్, శ్రీరాములు ,కిన్నెర మహేందర్ కార్యకర్తలు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముందస్తు బతకమ్మ వేడుకలు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల లో ముందస్తు బతకమ్మ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలోని విద్యార్థినిలు తీరోక్క పూలతో బతుక మ్మను పేర్చి ఆటపాటలతో అలరించారు. అలాగే నారక్కపేట, పంతులు పల్లె ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. బతుకమ్మ పాటలకు విద్యార్థులు నృత్యాలు చేశారు.

# విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలి

- ఉప్పరపల్లి హైస్కూల్ కు రెండు ఫ్యాన్లు బహుకరణ
- త్వరలో పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మిస్తాం
- స్ఫూర్తి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై స్ఫూర్తి అవగాహన కార్యక్రమం, తల్లిదండ్రుల సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, నృత్యం, సంగీతం వంటి విభిన్న విభాగాలలో సాధించిన విజయాలు గర్వంగా చెప్పదగినవి అని గుర్తుచేశారు. విద్యార్థులు విజయం సాధించడానికి క్రమశిక్షణ, సమయం పట్ల నిబద్ధత, నిరంతర కృషి ముఖ్యమని సూచించారు. పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. అనంతరం సీఈఓ రామ్ రెడ్డి విలువైన సూచనలను అందించారు. పాఠశాలకు రెండు ఫ్యాన్లు బహుకరించారు. పాఠశాల ప్రధాన ద్వారం నుండి ప్రధానోపాధ్యాయుని కార్యాలయం వరకు సిమెంట్ రోడ్డు వేయుటకు తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభ, ఆసక్తి, సామర్థ్యాలకు తగ్గట్టు సరైన కెరీర్ ఎంపిక చేసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా ఉన్నత పాఠశాల దశనుండే కృషి చేయాలని, ఎన్ని ఒత్తిడులు ఎదురైనా లక్ష్యం దిశగా ప్రయత్నాలు చేయాలని కలలు కనడమే కాకుండా వాటి సాకారానికి క్రమశిక్షణతో, పట్టుదలతో కృషి చేయాలని కోరారు. కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజానికి ఉపయోగపడే దిశలో జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సమయపాలనతో పాటు నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, పోటీ పరీక్షల పట్ల చురుకైన దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు సాధించిన రాష్ట్ర, జోన్, జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక ఫలితాలను ప్రస్తావిస్తూ, స్నేహపరమైన వాతావరణం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, తల్లిదండ్రుల సహకారం ఎంత ముఖ్యమో వివరిస్తూ మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థి ఆర్ఫిన్, ఆజాద్ ల తండ్రి మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమన్నారు. తన ముగ్గురు పిల్లలను ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో ఈ సంవత్సరము చేర్పించాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తరగతి గదులకు రంగులు సొంత ఖర్చులతో వేయించానని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వం, చదువుల మీద ఆసక్తి, సామాజిక విలువల పరంపరలో తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని షరీఫ్ అన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థుల తల్లులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైబ్రరీ గదిని పరిశీలించి ప్రతిరోజు ఒక పీరియడ్ కేటాయించాలన్నారు. పాఠశాల కిచెన్ గార్డెన్ పరిశీలించి వివిధ కూరగాయలు, ఆకుకూరల పెంపకం చేస్తున్న ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సునీత, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, ఎల్ మొగిలి,జి సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, బి.రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యా హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు




**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** స్థానిక ఆర్యా హై స్కూల్ ప్రాంగణంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా సజావుగా అమర్చారు. విద్యార్థినులు బతుకమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు శ్రీనివాసు, చందన, కావ్య పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ –"బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. విద్యార్థుల్లో సంప్ర దాయాల పట్ల అవగాహన పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు కీలకం" అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పూలతో, అలంకర ణలతో కళకళలాడింది. పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపు కున్నారు.

## లక్ష్మీపురం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**గూడూరు,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** గూడూరు మండలంలోని లక్ష్మీపురం పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, కలసి ముందస్తుగా దసరా, బతుకమ్మ,వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం దసరా బతుకమ్మ పండుగను పురస్కరించుకుని లక్ష్మీపురం పాఠశాలలో ముందస్తు వేడుకలను నిర్వహించి రావణాసురుని దహనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేసారు. అప్పరాజు పల్లి లో.... ప్రి బతుకమ్మ సందర్భంగా గూడూరు మండలంలోని అప్పరాజూపల్లి ఎంపియూపి ఎస్ పాఠశాలలో బతుకమ్మ పండగ సందర్భంగా విద్యార్థినిలందరికి గాజులు వేయించి, బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యండి షాహిన్,నిఖిల్,యశ్వంత్,సి ఆర్పి నరేష్, విఓ.నీల,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వికాసం నిధులను వెంటనే విడుదల చేయాలి

– ఆర్ఎస్పి డిమాండ్



**పర్వతగిరి సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసం పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించి ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జి ల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ యువ వికాసం పథకము ద్వారా రూ!! 50 వేల నుండి 4. లక్షల వరకు రుణాలు అందిస్తామని చెప్పి రూ!.6 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు ఈ పథకానికి రాష్ట్రంలోని నిరుద్యోగులు అర్హులు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 తేదీన లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తామని రుణాల మంజూరు పత్రాలను ఇంతవరకు అందించకపోవడం సరైంది కాదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా రాజీవ యువ వికాసం లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వీధి వ్యాపారుల కొరకు లోక్ కల్యాణ్ మేళ



**పరకాల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారుల కొరకు మెప్మా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి స్వానిధి యోజనలో భాగంగా లోక్ కళ్యాణ్ మేళ పై మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ ఆధ్వర్య ంలో అవగాహన కల్పించారు. డిజిటల్ లావాదేవీలపై సామాజిక భద్రతా పథకాలు వీధి వ్యాపారులకు కొత్తగా మొదటి విడత 15వేల రూపాయలు, రెండో విడత 25 వేల రూపాయలు, మూడో విడత 50 వేల రూపాయలు లోన్ తీసుకొని పూర్తిగా చెల్లించిన లబ్ధిదారులకు ఆర్థిక లావాదేవులపై అవ గాహన కల్పించారు. అక్టోబర్ 2 2025 వరకు లోక్ కళ్యాణ్ మేళ మున్సి పల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. మెప్మా ఆర్ పి ని సంప్రదించి వీధి విక్రయ దారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా టి ఎం సి టి. సతీష్, ఎస్బిఐ బ్యాంక్ అధికారి శ్రీనివాస్ మెప్మా సిబ్బంది, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రం లోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబురాల్లో విద్యార్థులు రకరకాల పూలను తీసుకువచ్చి బతుకమ్మలను పేర్చి కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ ఆటలు ఆడుతూ, పాటలు పాడారు. ఈ సందర్భంగా సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇచ్చిందని అన్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా మహిళలందరూ తొమ్మిది రోజులపాటు వైభవంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ రాజశేఖర్, ఆనంద్, ప్రవీణ్, రాజు, సదానందం, భూపాల్ రెడ్డి, సురేష్, సమ్మయ్య, మమత, అనూష, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచండి ప్రకృతిని కాపాడండి



**నర్సంపేట సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో శనివారం ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు. ఆధ్వర్యంలో జీవశాస్త్ర బోధికులు సిద్ధ బోయిన స్వరూప విద్యార్థులచే టిష్యూ పేపర్ బౌల్ లో విత్తనాల పెంపకం తయారీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా అటవీ శాఖ రేంజర్ అధికారి రవికుమార్. పాల్గొనగా మాట్లాడుతూ నేటి విద్యార్థి దశలో పిల్లలు రేపటి భావి భారత పౌరులు గా సమాజంలో ఎన్నో ఉన్నత రూపాలలో అభివృద్ధి చెందుతున్నట్టు విత్తనం మొక్క పకృతి ప్రసిద్ధి గా చెంది వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించి ప్రస్తుతం అక్కడక్కడ వర్షాలు భారీగా పడుతూ భూకంప నష్టాల నుండి భూమిని పకృతిని కాపాడడం విత్తనం లక్షణం అట్టి విత్తనం భద్రతగా ఖర్చు లేకుండా వాడి పడేసిన పేపర్ ను బెలూన్ రూపంలో గుండ్రంగా చేసి పీచు మట్టిలో మొక్కను భద్రపరిచి నీరు, గాలి సూర్యరశ్మి సహాయంతో పెంచడం వృక్షముగా మార్చి పకృతి పెరుగుదలకు తోడ్పడే విధంగా చేస్తూ సమాజాభివృద్ధిలో భూగర్భ జలాలు అడవులు పెరుగుదలలో పకృతి మెరుగుదలకి తోడ్పడుచున్న విద్యార్థులను అభినందిస్తూ ప్రతి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రధానోపాధ్యాయులు పోడియం కాంతారావు. సిద్దబోయిన స్వరూప,వాణి .భాస్కర్ .రాధిక రాజమౌళి. రమేష్. అరుణకుమారి .శీలం మల్లయ్య. కే స్వామి. నిర్మల . ప్రభుత్వ అటవీశాఖ ఉద్యోగస్తులు వెంకన్న. యోగేష్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న

### భూపాలపల్లి ఎమ్మెల్యే



**కాళేశ్వరం , సెప్టెంబర్ 21, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు - పద్మ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శ్రీ ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. ఆలయ ఉప ప్రధానార్చకులు ఫణీంద్ర శర్మ , వారి అర్చక బృందం ఆలయంలో ఎమ్మెల్యే తో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. తదనం తరం ఆశీర్వచనం వేదికపై శేష వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం చేసి ఆశీర్వది ంచి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## గీతాంజలి పాఠశాలలో

## ఘనంగా ప్రీ బతుకమ్మ వేడుకలు



**నర్సంపేట సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** బతుకమ్మ అంటే బతుకుని ఇవ్వమ్మా అని తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకునే తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఎంతో ఆనందంతో ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ బతుకమ్మ విజయదశమి తెలంగాణ పండుగలే కాదు మన రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలని ఈ పండుగను ఎప్పటికీ నిలిచిపోయే విధంగా జరుపుకుంటూ మన ముందు తరాల వారికి బతుకమ్మ విలువలను అందించాలని తెలిపారు అనంతరం ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ మన తెలంగాణలో జరుపుకునే ప్రతి పండుగలో సాంప్రదాయంతో పాటు ఆరోగ్య విషయాలు దాగున్నాయని వాటిని పాటిస్తూ మన తాతలు తండ్రులు ఆనందంగా ఆరోగ్యంగా ఉన్నారని అలాంటి పండుగలను మనం మరింత ప్రాముఖ్యత తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందంగా బతుకమ్మలను పేర్చి ఆనందించారు. ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ విద్యార్థులకు ఉత్తేజం కలిగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందించారు.

## సమత కళాశాలలో

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**తొర్రూరు, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** తొర్రూరు పట్టణ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో సమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థినీలు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సమత ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూలనే దేవతగా భావించి నిర్వహించుకునే పండుగ బతుకమ్మ పండుగ అని తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9వ రోజు సద్దుల బతుకమ్మతో ఈ ఉత్సవాలు ముగిస్తాయని ,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ బతుకమ్మ వేడుకోలు జరుపుకోవడం తెలంగాణ ఆడపడుచుల ఆచారసాంప్రదాయాలకు ప్రతిబింబంగాఎంతో ఘనంగా నిర్వహించుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగ అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. వెంకన్న,జూనియర్, ఒకేషనల్ , పారామెడికల్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




## బిట్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలంగాణ ఆడపడుచుల పండుగ అయిన బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి, పూజించి ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణకు తలమానికంగా ఉన్నటువంటి బతుకమ్మ పండుగను మన పాఠశాలలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, పూలను పూజించడం గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రాంతానికి మాత్రమే ఉందన్నారు. అనంతరం విజయదశమి పండుగ నిర్వహించుకుంటామని . ఈ బతుకమ్మ , దసరా పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపాలని వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఈ బాలాజీ విద్యాసంస్థల తరఫున తల్లిదండ్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు తీరోక పూలతో బతుకమ్మలు పేర్చుకొని వచ్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కన్నుల పండుగగా నిర్వహించి, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణము మార్మోగిపోయింది. అనంతరం రావణ దహనంతో విజయదశమి వేడుకలను నిర్వహించి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎనిమిదవ వేతన సంఘం అమలు పర్చాలని ధర్నా




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 20, (జనంసాక్షి):** ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకత్వ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించే ధర్నాలో భాగంగా శనివారం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే సీ అండ్ డబ్ల్యూ డీపో షెడ్ ఎదుట లోకోపైలట్ క్రూ లాబీ ఎదుట స్వచ్ఛందంగా కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మెన్ ఎస్ నాగరాజు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికులపై నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైల్వే కార్మికుల ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే లోకో పైలట్లకు కేంద్ర ప్రభుత్వం కిలో మీటర్ కు 25 శాతం అలవెన్స్ చెల్లించాలని, వీటి నుంచి 70 శాతం ఇన్కమ్ టాక్స్ మినహాయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలువలతో కూడిన వేతన సంఘాన్ని వెంటనే ప్రకటించి జనవరి 2026 నుండి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జి సాంబశివుడు, ట్రెజరర్ షోకిన్ మీనా, నాయకులు నిరాజ్ అగర్వాల్, కె శంకరయ్య, యూనియన్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**మరిపెడ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో మరిపెడ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయులు వివిధ రకాలైనటువంటి పూలను సేకరించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ, ఆనందోత్సాహాలతో ఘనంగా వేడుకలు జరిపారు. చివరగా బతుకమ్మలను సాగనంపడానికి ఏర్పాటుచేసిన నీటిలో వదలడం జరిగింది. ఇలాగ సహజమైనటువంటి పూలతో నీరు సుభ్రమై, ఆరోగ్యాన్ని ఇస్తుందని, సహజమైన రంగులతో, పుష్పాలతోనే బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సుజాత మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### కాళోజీ కళాక్షేత్రంలో

# కాకతీయ నృత్య నాటకోత్సవాలు

**ఈస్ట్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య




అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణా రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ. వెంకట రామి రెడ్డి  హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

## ఉపముఖ్యమంత్రిగా నియోజకవర్గంకు రాని కడియం అభివృద్ధి ఎలా చేశాడు

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఉపముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు రాజకీయ జన్మనిచ్చి న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని, ఒక్క శిలాఫలకం ఎందుకు వేయలేదని, ఉపముఖ్యమంత్రిగా ఉండి నియోజకవర్గంలో అడు గుపెట్టని నువ్వు నియోజకవ ర్గాన్ని ఎలా అభివృద్ధి చేశావని తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రశ్నించారు. నియోజకవర్గకేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ నిన్న ఎలక్షన్ మేనిఫెస్టో లాగా కడియం శ్రీహరి దొంగ లెక్కలు రిలీజ్ చేశారని 800 కోట్ల అభివృద్ధి అన్నది కేవలం బోర్డులపై నే ఉందని, వాస్తవానికి కేవలం 31 కోట్ల పనులు మాత్ర మే ప్రారంభం అయ్యాయని,అందులో కూడా సగం పనులకు బిల్లులు రాలేదని అన్నారు. 100 పడకల ఆసుపత్రి,నీటి ఎత్తిపోతలపథకం ఇవన్నీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చినవే దానికి సాక్ష్యం కడియం శ్రీహరే అని ,అవి కూడా ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల వచ్చాయని చెప్పడానికి సిగ్గుచేటన్నా రు. ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేయాలని, ఎవరు మంచివారో ప్రజలే ఓటు ద్వారా తీర్పు ఇస్తారని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్స్, వారి హక్కులను తెలుసుకోవాలి

- వేధింపుల నుండి రక్షించుకొనగలుగుతారు
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ చైర్ పర్సన్ వి.బి. నిర్మలా గీతాంబ

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** శనివారం జిల్లా న్యాయ సేవా సదన్ బిల్డింగ్, వరంగల్ లో జరిగిన ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. లింగమార్పిడి వ్యక్తులు ఎదుర్కొనే వేధింపుల నుండి న్యాయపరంగా రక్షణ పొందేందుకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించవచ్చునని తెలిపారు. లింగమార్పిడి వ్యక్తుల హక్కుల రక్షణ చట్టం ట్రాన్స్ జెండర్ వ్యక్తులను శారీరక, మౌఖిక, భావోద్వేగ, లైంగిక, మానసిక మరియు ఇతర వేధింపుల నుండి రక్షిస్తుంది అని తెలిపారు. ట్రాన్స్ జెండర్ లను వేధింపులకు గురి చేసిన వారికి  శిక్ష విధించబడుతుంది అని తెలిపారు. ట్రాన్స్ జెండర్ లు తప్పనిసరిగా ట్రాన్స్ జెండర్ కార్డును పొందాల్సిందిగా తెలిపారు. ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొనే ఎటువంటి న్యాయపరమైన సమస్యల నైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు పరిష్కరిస్తాయని భరోసా కల్పించారు. ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొం




టున్న సమస్యలను దగ్గర్లోని పోలీస్ స్టేషన్లను సంప్రదించి న్యాయం పొందాల్సిందిగా, ఒకవేళ అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయ సేవ సంస్థలను ఆశ్రయించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి ఎం.సాయి కుమార్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస.సుధీర్, సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాస్ కమ్యూనిటి నుండి లైలా, సుమారు 70 మంది ట్రాన్స్ జెండర్లు పాల్గొనడం జరిగింది.

## మంచినీటి బావిలో తొలగించిన కొంగ కళేబరం

- చెత్తాచెదారం తొలగింపు, బావి చుట్టూ పరిసరాల పరిశుభ్రత
- జనంసాక్షి కథనానికి స్పందన



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మంచినీటి బావిలో ఉన్న కొంగ కళేబరాన్ని చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు. శనివారం జనం సాక్షి దినపత్రికలో మంచినీటి బావిలో కొంగ కళేబరం.. పేరుకుపోయిన చెత్తాచెదారం.. అని వచ్చిన కథనానికి ఆయన వెంటనే స్పందించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో మంచినీటి బావిలో ఉన్న కొంగ కళేబరాన్ని, బావిలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగింపజేశారు. అలాగే బావి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేయించారు.

## రోడ్డు కోసం భూ సేకరణ పూర్తికి చర్యలు తీసుకుంటాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనం సాక్షి):** నాగపూర్ నుండి విజయవాడ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న 12 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి భూ సేకరణ ప్రక్రియపై సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ నాగపూర్ –విజయవాడ కారిడార్, మహాదేవపూర్ –కాళేశ్వరం జాతీ య రహదారి వెడల్పుకు అటవీశాఖ భూ కేటాయింపుల పురోగతిని సమీక్షించారు. రహదారుల నిర్మాణంలో ఎదుర వుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. జాతీయ రహదారులు ప్రజల రవాణా, ఆర్థికాభివృద్ధికి కీలకమని గుర్తు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్ పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం వస్తువులకు సబ్సిడి

- జిల్లా ఉద్యాన వనశాఖాధికారి సునీల్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఉద్యాన వనశాఖ ద్వారా తేనెటీగల పెంపకం చేసే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం కింద వివిధ వస్తువులను సబ్సిడి కింద ఇవ్వడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి  ఏ సునీల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ తేనెటీగ పెట్టెలు, పరికరాలు, ప్రాసెసింగ్ యూనిట్లు హనీ ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు తదితర వాటికి సబ్సిడీ ఇవ్వడం జరుగు తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 8977714063 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఆది కర్మ యోగి అభియాన్

**నెరడిగొండ సెప్టెంబర్20(జనంసాక్షి):** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడమే ఆది కర్మయోగి ముఖ్య ఉద్దేశమని బ్లాక్ మాస్టర్ ట్రేని జాదవ్ తానాజీ అన్నారు. శనివారం రోజున ఆది కర్మ యోగ్యంలో భాగంగా లింగట్ల గ్రామ పంచాయతీలోని మారుమూల గ్రామం అయినా చింతగూడ లో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక సదుపాయాల ఆవశ్యకత, అందుబాటులో ఉన్న వనరులను గుర్తించడానికి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా చింతగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కార్యచరణను రూపొందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గిరిజన ఉపాధ్యాయులు దేవరావు మోతిలాల్ బాబుజీ నాయక్ అంగన్వాడి టీచర్ సుష్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక మానసిక ఆనందాన్ని తోడ్పడతాయి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలో లోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా లాన్ టెన్నీస్ పోటీలను ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ. క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్ఫూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, వెలువరించి సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి పి.శ్రవణ్ కుమార్ , స్పోర్ట్స్ సూపర్వైజర్, పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, జనరల్ కెప్టెన్ మెడ.మల్లేశ్, లాన్ టెన్నీస్ కెప్టెన్ పి .శ్రీరాములు నాగేశ్వర్ రావు, వివిధ క్రీడాల కెప్టెన్‌లు క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండల రిటైర్డు ఉద్యోగుల సంఘం నూతన కమిటి ఎన్నిక

**పాలకుర్తి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండల రిటైర్డు ఉద్యోగుల సంఘం నూతన కమిటి ఎన్నికైంది. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఆ సంఘం అత్యవసర సమావేశం కే. కృష్ణ సారథ్యంలో జరిగింది. అనంతరం నూతన కమిటి ఎన్నికైంది. మండల అధ్యక్షుడుగా దొంగరి సోమయ్య, అసోసియేట్ ఉపాధ్యక్షుడిగా దోకూరు రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా సింగారపు దీపక్, కోశాధికారిగా లింగంపల్లి రామస్వామి, ఉపాధ్యక్షుడుగా చాట్ల సోమయ్య, ప్రమీల, కాశీం, బాలమల్లు, సరోజన ఎన్నికయ్యారు.

# బోజేర్వు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండలంలోని బోజేర్వు ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక మహిళలు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేశారు. అనంతరం, బతుకమ్మ పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆట పాటలతో పాఠశాల ఆవరణలో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పరమేశ్వర్, విజేందర్, శ్వేతాశ్రీ, మహిళలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు. శనివారం మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన తొగరు సునీత కుమారస్వామి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద 26 వేల చెక్కు మంజూరు కాగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రె స్ అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, చెన్నారావుపేట కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కర్దూరి సంపత్ రెడ్డి, ఊరుగొండ కుమారస్వామి, అమ్మ చిరంజీవి, రమేష్, షేక్ ఇమామ్, సింగరబోయిన రాజు, మొగులోజు దామోదర్, మల్లాడి వీరారెడ్డి, ఊరుగొండ చేరాలు, దయ్యాల బాలకోమురు, దయ్యాల రాజాలు, నలమాస శ్రీను, పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్ల పై నిలుచుని నిరసన



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 20(జనంసాక్షి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినెంట్ వర్కర్లకు పాత పరిధిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, జీతాలు తగ్గించే జీవో నెంబర్ 64 ను వెంటనే రద్దు చేయాలని చేస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ మాట్లాడుతూ, ప్రభుత్వం తొమ్మిది రోజుల సమ్మె చేస్తున్న హాస్టల్ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కార్మికులు చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. దసరా పండుగ సమీపిస్తుంటే హాస్టల్ వర్కర్లు మాత్రం ఆరు నెలలు జీతాలు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నాగలక్ష్మి, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కమల, బాలు, సత్యం, ఇందిరా, విజయలక్ష్మి, సుమలత, సారీబాబు, రాఘవులు పాల్గొన్నారు.

# మహర్షి కళాశాల ఆధ్వర్యంలో బతకమ్మ వేడుకలు



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** మహర్షి కళాశాల వారి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు జిల్లా కేంద్రంలోనీ మహర్షి విద్య సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా కళాశాలలో బతుకమ్మ వేడుకలు కళాశాల కరస్పాండెంటెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని వేడుకలు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని కళాశాల విద్యార్థులకు తెలియచేశారు, చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చి,విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో, వివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ కళాశాలకు, ములుగు జిల్లాకి మన మంత్రి సీతక్క కి మంచి పేరును తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకకులు, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి పాల్గొన్నారు.

# కార్యదర్శులకు వినతి పత్రాల అందచేత

**పాలకుర్తి, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్ పెంచాలని డిమాం డ్ చేస్తూ శనివారం మండలంలోని బమ్మెర, గూడూరు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందచేశారు. ఈ సందర్భం గా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చెరుపల్లి యాదగిరిస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేయూత పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్రెడ్డి వెం టనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రూ. 4 వేల నుంచి రూ. 6 వేలు పెం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బొంకూరి ఉప్పలయ్య, సోమనర్సయ్య. ఓమయ్య, వెంకబయయ ఉన్నారు.

# కృష్ణవేణిలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఖానాపూర్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బతుకమ్మను వివిధ రంగుల పూలతో పేర్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటిఎస్ పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు . ప్రతి ఏడాది బతుకమ్మ పండుగను తమ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు .కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న పలువురు నాయకులు



**నెరడిగొండ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**మాజీ గిరిజన ఎమ్మెల్యే గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన గొప్పనేత అని అల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీంరావు పేర్కొన్నారు.శనివారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గిరిజన ముద్దు బిడ్డ అనేక మంది గిరిజనులకు సహాయం అందించిన దాత,నియోజక వర్గన్ని అభివృద్ధి పథంలో నడిపించినా మహాను భావులు, ముఖ్యంగా ఐటీడీఏ లో అనేక మంది గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నేత అజ్మీరా గోవింద్ నాయక్ మాజీ ఎమ్మెల్యే ని వారి కుటుంబ సభ్యులను వారి నివాసం లింగాపూర్ వెళ్లి కలిసి వారి యోగ క్షేమాలను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీమ్ రావు నాయక్ రిటైర్డ్ ఈఈ అడిగి తెలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.అలాగే వారి సహోదరులు అజ్మీరా హరినాయక్ ని కలిశారు.కలసిన వారిలో ఇచ్చోడ నాయక్ రాథోడ్ శివలాల్ నాయక్ ఆడే మానాజీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్ నాయక్ పీఆర్టియు టీజీ జిల్లా అధ్యక్షులు చౌహాన్ గోవింద్ రావు రిటైర్డ్ టీచర్ తదితరులు ఉన్నారు.

# అమీనాబాద్‌లో పోషణ మాసం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** అమీనాబాద్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు రాధిక, సంధ్యారాణిలు పోషకాహారం పై తల్లులు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాల ప్రత్యేకతను వివరించారు.అలాగే అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా సింధుజ, ఆశా కార్యకర్తలు రాధిక, రమాదేవి, ఏఎన్ఎం పుష్పలత, గర్భిణీలు, తల్లులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై 48 గంటల నిరాహార దీక్ష



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 19(జనంసాక్షి).**మండలం కేంద్రం లో బీజేపీ రాష్ట్ర నాయకులు రెవిన్యూ డివిజన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ, ఏటూరు నాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందడం వలన గత 45 సంత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా భూములు లకు హక్కు పత్రాలు వచ్చి, భూముల సమస్య పరిస్కారం అయ్యో అవకాశం ఉన్నది. కానీ నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి 2023 లో ప్రతిపక్ష ఎమ్మెల్యే గా ఉండగా రెవిన్యూ డివిజన్ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తరం ఇచ్చినట్టు అడ్వాటేజింగ్ చేసి, ఏజెన్సీ ప్రాంత ప్రజలను నమ్మించి మైదాన ప్రాంతంలో అమలు చేశారని అన్నారు. అదేవిదంగా ప్రతి పక్ష పార్టీ ఎమ్మెల్యే గా మంగపేట మండలంలోని రాజుపేట గ్రామాన్ని మండలం చేస్తాను అని చెప్పి ప్రజలను నమ్మించిన చరిత్ర కూడ మంత్రి దే అన్నారు. అదేవిదంగా ఏటూరునాగారం మండలం లో ప్రతి పక్ష నాయకురాలు గా ఉండగా పర్యటన చేసినప్పుడు చల్పాక ఎలిశెట్టి పల్లి వాగుపై బ్రిడ్జి, ఏటూరునాగారం కరకట్ట ఎత్తు పెంచుతామని చెప్పిన మంత్రి ఇప్పటి వరకు ఇందులో ఒక్కటైనా పూర్తి చేసిన చరిత్ర ఉన్నదా అన్నారు. అలాగే కన్నాయిగూడెం మండలంలో పర్యటన చేసిన ప్రతి సారి తలపున గోదావరి ఉన్నది ఈ ప్రాంతంలో సాగునీరు త్రాగునీరు లేక వ్యవసాయం చేసే పరిస్థితి లేక భూములు బీడు పోతున్నాయని మాట్లాడిన నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి మైదాన ప్రాంతానికి సాగునీరు త్రాగునీరు తీసుకు వెళ్లారు. మల్లంపల్లి మండలం చేసి, ములుగు మున్సిపాలిటీ చేశారని, ఇప్పటికైనా బలహీన వర్గాల ప్రజలు మేధావులు అలోచించి అర్థం చేసుకొని మోసపూరి తమైన మాటలు చెప్పి ఏజెన్సీ ప్రాంత ప్రజలను మోసం చేసినందుకే రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం 48గంటల నిరాహార దీక్ష చేస్తున్నామని బీజేపీ నాయకులు ఆర్ డి ఎస్ అధ్యక్షులు జాడి రామరాజు నేత అన్నారు.

## పదవి విరమణ పొందుతున్న అధికారికి సన్మానం



**శ్రీరంపూర్(జనంసాక్షి):** సింగరేణి జిఎం కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కార్పొరేట్ డి.వి. సుబ్రహ్మణ్యం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా జిఎం శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ డి.వి .సుబ్రహ్మణ్యం సింగరేణి లోనే కీలకమైన సిసిఒ(కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్)లో ఓ.ఎస్.డి గా ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని కంపెనీకి లాభాలు చేకుర్చారని,క్వాలిటీ మెరుగుపరచుటలలో ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి లాభాలు తీసుకొచ్చారని,సింగరేణిలోని గనులకు గ్రేడులను కేటాయించటంలో కీలకమైన భాద్యతలు చేపట్టారని,పదవి విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ, ఎజిఎం ఫైనాన్స్ బీభత్స,ఏరియా ఇంజనీర్ టి రమణ రావు,ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కూర్మ రాజేందర్,ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏ వెంకటేశ్వర రెడ్డి,వెంకటేశ్వర్లు,డీజీఎంలు అనిల్ కుమార్, రాజన్న, ఆనంద్ కుమార్,మల్లయ్య,ఏరియా రక్షణాధికారి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవే పరమావధి



**తొర్రూరు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పనిచేయాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్ కుమార్ అన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, హెచ్ఎం సుల్తానాలతో కలిసి విక్రమ్ కుమార్ మాట్లాడారు.సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అరుణ్ , రాధిక, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ తాసిల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 20( జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఇక్బాల్ ను శనివారం ఇలా వరంగల్ మండలం వరంగల్ మండలం చెందిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోకే ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిల వరంగల్ మండల్ అధ్యక్షులు మంద భారతీ రామచందర్ కిల వరంగల్ మండల్ ప్రధాన కార్యదర్శి శ్రీవాణి మహేందర్ వరంగల్ మండల్ మా అధ్యక్షులు బండి లక్ష్మణ్ మాజీ జిల్లా అధ్యక్షులు గజ్జె గోవర్ధన్ పాల్గొన్నవారు. అదేవిధంగా కుమార్ యాదవ్ మార్కెట్ చందర్ సాంబయ్య పూర్ణచందర్ అంబదాస్ లక్కర్స్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## రోడ్ మీదనే ఆపరేషన్ చేసిన ప్రముఖ ఆర్థోపెడిషన్ డాక్టర్ సిఎస్ అభిలాష్



**జనగామ ప్రతినిధి, సెప్టెంబర్ 20(జనంసాక్షి ):** జిల్లాలో నెల్లుట్ల ఓవర్ బ్రిడ్జి మీద ఈరోజు సాయంత్రం అనుకో కుండా జరిగిన ప్రమాదం నందు గాయపడిన క్షతగాత్రులకి రోడ్డు మీదనే ప్రాథమిక చికిత్స చేసి కుట్లు వేసి తన యొక్క ఔదర్యాన్ని చూపిన డాక్టర్ అభిలాష్, నెల్లుట్ల బ్రిడ్జి మీద ప్రమాదం జరిగిన వెంటనే అటుగా వెళుతున్న ఆయుష్మాన్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ అభిలాష్ సి ఎస్ గారు మరియు మాచర్ల బిక్షపతి గారు ఆ ప్రమాదాన్ని గమనించి వెంటనే వారు కారు నుంచి దిగి వారికి ప్రాథమిక చికిత్స అందించి ఎక్కడైతే గాయం జరిగిందో అక్కడ రక్తస్రావం జరుగుతుంటే వెంటనే తన కారులో ఉన్న ప్రాథమిక కిట్ తీసుకొని కుట్లు వేసి ప్రాణాపాయం నుండి కాపాడిన సంఘటన ఈరోజు సాయంత్రం జనగామ నందు జరిగింది. ఈ విధంగా చేసిన వెంటనే రోడ్డు మీద ఉన్న ప్రజలు అటుగా వెళుతున్న ప్రజలందరూ ఈ యొక్క సన్నివేశాన్ని చూసి ప్రతి ఒక్కరు డాక్టర్లన్నీ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టూ వీలర్ త్రీ వీలర్ ఫోర్ వీలర్ ఎవరైనా సరే వారి యొక్క వాహనం నందు ప్రాథమిక కిట్టు కచ్చితంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలియజేయడం జరిగింది.

## గుర్తింపు సంఘం నాయకులతో జిఎం స్ట్రక్చర్ మీటింగ్



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ నాయకులతో స్ట్రక్చర్ మీటింగ్ జిఎం ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు విన్నవించిన సమస్యలను ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,ఏరియా ఇంజనీర్ టి రమణా రావు,ఏజెంట్లు కూర్మ రాజేందర్,శ్రీధర్,రవి కుమార్, డిజిఎంలు అనిల్ కుమార్,రాజన్న,ఆనంద్ కుమార్ గారు, డివై సిఎంఒ డాక్టర్ రమేష్,సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు కొట్టే కిషన్ రావు,బద్రి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20 జనం సాక్షి**మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 66వ జన్మదినాన్ని పురస్కరించుకొని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజరు అయి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రక్త నిల్వలు లేక తల సేమియా వ్యాధిగ్రస్తులు, రోడ్డు ప్రమాద బాధితులు, గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన కార్యక్రమని ఏర్పాటు చేసామని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది రక్తదానం చేసినట్టు తెలిపారు. మేము పిలవగానే రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని, మంచిర్యాల ప్రజలకు వారి సేవలు ఇలాగే కొనసాగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన కోఆపరేషన్ చేర్మెన్ కొట్నాక్ తిరుపతి, జిల్లా అర్జీపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,అధికార ప్రతినిధి పూర్ణచేందర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరిఫ్ మండల అధ్యక్షులు పింగలి రమేష్, జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్,నలిమేలా రాజు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**పట్టణం పరిశుబ్రగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శనివారం స్వచ్ఛత హి సేవ ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ఇంటి వద్ద ఉన్న చెత్తను మున్సిపాలిటీ నుండి వచ్చే చెత్త బండిలోనే వేయాలని ప్రజలకు సూచించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకొని పర్యావరణం పై దృష్టి సారించాలని అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా కొనసాగిన ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, నాయకులు శ్యామ్ మోహన్ రావు లతోపాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.



# సమత డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**తొర్రూరు, 20 సెప్టెంబర్ ( జనం సాక్షి)**తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను నగరంలోని సమత డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది, స్థానిక మహిళలు కలిసి పూలతో అందమైన బతుకమ్మలను అలంకరించి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ కళాశాల ఆవరణను ఉత్సాహభరితంగా మార్చారు .ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన సంస్కృతి, వారసత్వానికి ప్రతీక. పండుగలు విద్యార్థులలో ఐక్యత, సహకారం, సృజనాత్మకతను పెంపొందిస్తాయి. ఆధునిక విద్యతో పాటు సంప్రదాయాలను మరచిపోకుండా గుర్తుంచుకోవడం అవసరం." అని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మహిళల సృజనాత్మకతకు ప్రతిరూపం. పూలతో ప్రకృతిని స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేస్తుంది. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సామాజిక రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలి." అని అన్నారు.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తండా హరీష్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ కేవలం కళాశాల ఉత్సవం మాత్రమే కాదు, ఇది సమాజానికి సందేశం. పండుగల ద్వారా విద్యార్థులు సోదరభావం, సమానత్వం, సహకార భావాలను అలవరచుకోవాలి." అని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత బతుకమ్మ అలంకరణ పోటీలు, జానపద నృత్యాలు, పాటలు, కొలాటాలు నిర్వహించబడ్డాయి. చివరగా కళాశాల ఆవరణలోని చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చెట్లను రక్షించి పూజించడమే మన సంస్కృతి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మహదేవపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి).** చెట్లను రక్షించి పూజించడమే మన సంస్కృతి సాంప్రదాయమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చెట్లను పూజించే సంస్కృతి సంప్రదాయాలు ఎక్కువగా ఉంటుందని చెట్లను రక్షించి పూజించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు జోగిని పెల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మహదేవపూర్ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం. హనుమాన్ ఆలయం ఆవరణలో జమ్మి చెట్టును మాజీ ఎమ్మెల్యే పుట్టమధుకర్. మండల నాయకులు మహిళానాయకురాలతో కలిసి జమ్మి చెట్టునునాట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జోగినిపల్లి సంతోష్ కుమార్ ఆలోచన చాలా గొప్పదని భావితరాల భవిష్యత్తుకు చెట్లు ఎంతో ఉపయోగపడతాయని. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా మొదట జమ్మి చెట్టును పూజించి దసరా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ క్రమంలో ప్రతి ఆలయములో జమ్మి చెట్టు ఉండాలని జోగిని పెల్లి సంతోష్ కుమార్. ఆలోచనలతో ఆలయాలలో జమ్మి చెట్లను నాటడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు చెట్లను ప్రేమించి రక్షించాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండపార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు. జవ్వాజి తిరుపతి. మాజీ సర్పంచులు శ్రీపతి బాబు. నాగుల లక్ష్మారెడ్డి.సినీయర్ నాయకులు అంన్కారి ప్రకాష్.కూరతోట శ్రీహరి.పొతవేంకట స్వామి.ఓడేటి రవిందర్. యూత్ నాయకులు. మండలమహిళా నాయకురాలు కేదారి గీత పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి



**చిట్యాల /మొగుళ్ళ పల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** అక్రమ ఇసుక రవాణాను అదుపు చేయవలసిన నాయకులే అడ్డగోలుగా అర్ధరాత్రిలు, అడ్డు అదుపు లేకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని వెంటనే అక్రమ ఇసుక రవాణాన్ని అదుపు చేయాలని చిట్యాల మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, జెడ్పిటిసి గొర్రె సాగర్, మొగుళ్లపల్లి జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల, మొగుళ్ళపల్లి మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ నాయకులు, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతిలపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ టేకుమట్ల మండలం బిఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసిస్తూ, ఇసుక అక్రమ రవాణాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ చిట్యాల ,మొగుళ్ళపల్లి మండల కేంద్రాల్లో ధర్నా రాస్తారోకో నిర్వహించారు .అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా అదుపు చేయవలసిన నాయకులు అడ్డగోలుగా అర్ధరాత్రిలు హద్దు, అదుపు లేకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని తెలిపారు. దయ్యాలు, వేదాలు వల్లినట్లు సొంత పార్టీ దొంగలే ఇసుకను తరలించుకుపోతుంటే ప్రతిపక్షం పైన కాంగ్రెస్ నాయకులు నోరు జారడం సరికాదన్నారు .గ్రూపు రాజకీయాలతో గడులు, బడుల పేరు మీదుగా రాత్రింబవళ్లు అక్రమ ఇసుక రవాణాను తరలిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పైన ధ్యాస లేక ప్రతిపక్షపాత్రుడైన గండ్ర దంపతుల పైన బురద రాజకీయాలు చేయడం సిగ్గు సేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి, అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని, దీనికి భూపాలపల్లి ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**పాలకుర్తి, సెప్టెంబర్ 20(జనంసాక్షి)** రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం చేసిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీని 'వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. సంక్షేమ బోర్డులో 10 వేల కోట్ల బడ్జెట్ కెటాయించాలని కోరారు. ఉచిత బస్సు, ఉచిత రైలు ప్రయాణం, హెల్త్ కార్డులు. సంక్షేమ పథకాలలో 20 శాతం కోటా కెటాంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణ త్యాగాలు చేసిన 1200 మంది ఉద్యకారుల కుటుంబాలను అన్ని విధాలుగా అదుకోవాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న హైదరాబాద్లోని ఇందిరాపార్కు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందగిరి రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్, సంగి వెంకన్న, అనుముల అంజీరావు. తదితరులు ఉన్నారు.

# జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు



**మహదేవపూర్: సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** బాలుర ఉన్నత పాఠశాలమహదేవపూర్ లో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో విశేష ప్రతిభను కనబరిచిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనందున పాఠశాల ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలస్థాయి పోటీలలో విశేష ప్రతిభను కనబరిచిన మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 17 వాలీబాల్ లో ప్రథమ స్థానం 14 వాలీబాల్ లో ప్రథమస్థానం 17 ఖో. ఖో .లో జాయింట్ వినర్స్ గా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఆర్.అనిల్ కుమార్,వ్యాయమ ఉపాధ్యాయులు శిరంగి రమేష్. తెలిపారు. మండలస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు, 17 వాలీబాల్ లో కైలాష్, రాము, రాంచరణ్, బి రాహుల్, ఎం రఘు , 14 వాలీబాల్ లో టి. చెందు, జే.చిరంజీవి, క్రీస్తుపాలు, బిహేచ్ఛ్ అంజిబాబు, 14 ఖో ఖో లో జే. చిరంజీవి, వినయ్, అంజిబాబు, 17 ఖో ఖో లో పి సుమన్,హెచ్ లక్ష్మణ్ ఎంపికైనారని త్వరలో నిర్వహించే జిల్లాస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ అనిల్ కుమార్, ఉపాద్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజయ్య,దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, అనిల్ , సమ్మయ్య, అనిత, కవిత, సాజహా బేగం ,కోటేశ్వర్లు, అనిల్ కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు.

## జోహార్ హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్20(జనం సాక్షి ):**తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక నిలిచే రాష్ట్ర పండుగ అయినటువంటి బతకమ్మ పండుగ సంబరాలను జోహార్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేష్మ అబ్దుల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు విద్యార్థులు సైతం కొనసాగే విధంగా బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు.రంగురంగుల దుస్తులను ధరించి,సుందరంగా ముస్తాబయి వివిధ రకాల పూలతో అందంగా పేర్చి తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి ఒక చోటికి చేర్చి బతుకమ్మ పాటలకు లయబద్ధంగా బతుకమ్మ ఆటలను ఆడారు. అలాగే మహిళా ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆటలను, కోలాటాలను ఆడి సందడి చేసి సంబరాలను జరుపుకున్నారు.అనంతరం బతుకమ్మలను పాఠశాల సమీపంలో కృత్రిమ నీటి సంపులో నిమజ్జనం నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లలిత,సరిత, అపర్ణ,దివ్య,కొండం మధుకర్,రాపర్తి సుధాకర్,మహేందర్ మరియు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# నేటి నుంచే పూల సంబురం

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

3) ముద్దపప్పు బతుకమ్మ: ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.

4) నానే బియ్యం బతుకమ్మ : నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.

5) అట్ల బతుకమ్మ : అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు.

6) అలిగిన బతుకమ్మ : ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.

7) వేపకాయల బతుకమ్మ : బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

8) వెన్నముద్దల బతుకమ్మ : నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

9) సద్దుల బతుకమ్మ : ఆశ్వయుజ అష్టమి, ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ పండుగను పురస్కరించుకుని ఆడపడుచులందరూ అత్తవారింటి నుండి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి సిద్ధమవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ రోజు సాయంత్రం దేవాలయాల్లో పాటలు పాడుతూ ఆటలు ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాశయాలలో నిమజ్జనం చేస్తారు. అయితే చివరి రోజు బతుకమ్మ (సద్దుల బతుకమ్మ) పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిల్లిపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి.

## కేజీబీవీ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

- **మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటున్న విద్యార్థినులు**
- **డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్,గుగులోత్ సూర్య ప్రకాష్ నేతలతో వెల్లడించిన విద్యార్థినులు.**



**గూడూరు, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** కేజీబీవీ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిఎస్ఎఫ్ఐ నేతలు కోరారు. శనివారం గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన ఘటనపై వాస్తవాలు తెలుసుకోవడానికి డిఎస్ఎఫ్ఐ బృందం పాఠశాల విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్,గుగులోతు సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ 5 క్వింటాళ్ల బియ్యం మాయం జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాల ని,విచారణలో తేలిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. అ దే విధంగా జరిగిన ఘటనపై విద్యార్థినిలు మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటూ, మా స్పెషల్ ఆఫీసర్ ను కావాలని రాజకీయ కుట్రలు చేసి ఇరికించాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల రిపోర్టు తీసుకోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్న మేము ఉపేక్షించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ మండల ఇన్చార్జి వీరేష్,నవీన్,సురేష్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం

**బెల్లంపల్లి డివిజన్ క్షయవ్యాధి సూపర్వైజర్ శశికాంత్**

**భీమిని సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** బుధవారం రోజున భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధి లోని కరీజీ భీంపూర్ ఆరోగ్య ఆయుష్మాన శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో క్షయవ్యాధి సూపర్వైజర్ శశికాంత్ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పించారు రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారనీ క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. శిబిరంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రామీడి జలపతి, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, ఎంఎల్హెచ్పీలు ఉమామహేందర్,ప్రవళిక,పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఏఎన్ఎంలు మీనా, హేమలత సంతోషమ్మ,ల్యాబ్ టెక్నిసియన్ మల్లక్క,ఆశ కార్యకర్తలు రాజేశ్వరి, నిర్మల, రజిత వసంత, అంగన్వాడీటీచర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనసూయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**మల్హర్,సెప్టెంబర్ 20(జనం సాక్షి) :** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హనుమాన్ సెంటర్లో నేడు ఆదివారం చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో, రెనే హాస్పిటల్ మంథిని, రుద్ర సత్యంబాబు పిల్లల హాస్పిటల్ గోదావరిఖని సహకారం తో తాడిచెర్ల హనుమాన్ జంక్షన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అనసూమ్మ ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ పటేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా అనసూయమ్మ చారిటెబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరు కానున్నారని అలాగే ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సత్యం బాబు ఎంబిబిఎస్ డిసిహెచ్, డాక్టర్ వి లక్ష్మి నారాయణ ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్ పాల్గొననున్నట్లు తెలిపారు.

## వరదల్లో, పండగల్లో జిల్లా అధికారుల పనితీరు అభినందనీయం!

- **అవగాహన రహిత పనులతో సున్నిత ప్రాంతాన్ని ఇబ్బంది పెట్టద్దు.**
- **ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షులు, జాబిర్ హైమద్...**



**బైంసా, సెప్టెంబర్20,(జనంసాక్షి) :** ఇటీవల సంభవించిన వరదలు, శాంతియుతంగా జరిగిన పండగల నేపథ్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పనితీరు అభినందనీయమని ఏ.ఐ.ఎం.ఐ.ఎం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు,బైంసా మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ జాబిర్ హైమద్ అన్నారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...బైంసా లాంటి సున్నీత ప్రాంతంలో ప్రజలు,అధికారులు సమన్వయం మెలగాలని అన్నారు. గతంలో శివాజీ చౌక్ ప్రాంతంలో శివాజీ విగ్రహ గద్దె నిర్మాణ ఏర్పాటు పనిలో భాగంగా యువకులు గుంతను ఏర్పాటు చేసుకోగా అట్టి గుంతను ఇక్కడి అధికారులు పూడ్చివేయాలంటూ మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారని ఆరోపించారు. అలాగే వెంకటేశ్వర టెంపుల్ ప్రాంగణంలో అక్కడి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసుకున్నటువంటి షెడ్డు నీ సైతం ఇక్కడి అధికారులు తొలగించమన్నారని ఆరోపించారు. బైంసా లాంటి సున్నీత ప్రాంతంలో సమన్వయంతో ఉండి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే బైంసా మున్సిపల్ ప్రాపర్టీ విషయంలో సైతం ఇదే తంతు జరుగుతుందనీ ఆరోపించారు. నిమజ్జన వేడుకలు,ఇతరేతర కార్యక్రమాల నేపథ్యంలో అధికారులు,ప్రజా నాయకులు సమావేశాల కోసం విశ్రాంతి భవనం ఉంది కానీ అక్కడే అధికారులు మాఖం వేయడానికి కాదని ఆరోపించారు. 70 వేల మందికి ఉన్నటువంటి భైంసా తహసిల్ కార్యాలయానికి ప్రతిరోజు నిత్యం వందల మంది వచ్చి పోతుంటారని, అక్కడ కూడా పార్కింగ్, తాహసిల్ కార్యాలానికి వెళ్లే రూటు పై ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నాయకులకేనా?

- **ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్**
- **బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం**
- **అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి...**




**ఆత్మకూర్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** ప్రభుత్వ పథకాలన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఈర్సండ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఈర్సండ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి,మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి,మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి,గిన్నారపు మైబు,మాదాసి కట్టమల్లు,మాదాసి సారయ్య,గిన్నారపు శ్రీలత,మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ,మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత,మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.

## పథకాల వర్తింపులో పారదర్శకత

- **నిరుపేదలకు గూడు కల్పిస్తాం**
- **ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో పథకాల వర్తింపులో పారదర్శకత ఉంటుందని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని కొలంగూడా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేద లబ్ధిదారులకు గూడు తప్పక కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని నిరుపేద లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని గూడు లేని వారికి తప్పకుండా గూడు కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిక్కచ్చిగా చెప్పారు. అలాగే స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించి విన్నవించుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ఎంపీడీవో రత్నాకర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, తదితరులు ఉన్నారు.

## ముందస్తు అక్రమ అరెస్టులు పిరికిపంద చర్య



**గణపురం, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** టేకుమట్ల బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య అని బి.ఆర్.ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అదే అక్రమఇసుక రవాణా అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలుపునివ్వడంతో స్థానిక ఎమ్మెల్యే పోలీస్ ల సహాయం తో మా బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వాళ్ళ ఇంటి వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే కార్యక్రమాలను పోలీసుల సహాయంతో ఈ ప్రభుత్వం అణిచివేయాలని చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, డాక్టర్ గంజి కన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు


భీమిని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినుల బతుకమ్మ సంబరాలు


కడెం మండలంలో బతుకమ్మతో విద్యార్థినులు, ఆడబిడ్డలు


గణపురంలో బతుకమ్మ సంబరాల్లో మాట్లాడుతున్న ఉడుత సాంబయ్య


కురవి మండలం రాజోలు పాఠశాలలో..


చిట్యాలలో బతుకమ్మ సంబరాల్లో ఎంఈవో కోడెపాక రఘుపతి

## నర్సంపేట సబ్ కోర్టు ఏజీపీగా అంబటి రాజ్ కుమార్



నర్సంపేట సెప్టెంబర్ 20 ( జనం సాక్షి) : నర్సంపేట సబ్ కోర్టు ఏజిపి అంబటి రాజ్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది తెలిపారు పట్టణ కేంద్రానికి చెందిన న్యాయవాదిగా 15 సంవత్సరాల నుండి నర్సంపేట కోర్టులో న్యాయవాది గా పనిచేస్తున్నారు. పలువురు న్యాయవాదులు తెలిపారు ఈ ఉత్తర్వులో నర్సంపేట సబ్ కోర్టు ఏజిపి గా మూడు సంవత్సరాలు పాటు అదనపు గవర్నమెంట్ లీడర్ గా కొనసాగనున్నట్లు తెలంగాణ న్యాయశాఖ కార్యాలయం ఉత్తర్వులో వచ్చినట్లు తెలిపారు.

## నేడు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

పరకాల, సెప్టెంబర్ 20 (జనం సాక్షి): పరకాల పట్టణంలో నేడు ఆదివారం స్వేరోస్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మేకల చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు స్వేరోస్ పట్టణ కమిటీ తెలిపారు. పరకాల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరకాల పట్టణ స్వేరోస్ ఒంటేరు చక్రి, బొచ్చు రాజు, చిన్నికృష్ణ, పెండ్యాల రవీందర్, మంద మనోజ్ కోరారు.

## గొర్రె ప్రాణాలు కాపాడిన డాక్టర్ నరేష్



గంగారం సెప్టెంబర్ 20 (జనం సాక్షి) : గొర్రె గర్భంలో చనిపోయిన పిల్లను బయటకు తీసి, గంగారం పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ ఒక రైతుకు చెందిన గొర్రె ప్రాణాలను కాపాడారు. గంగారం మండలం పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన పడిదల సంపత్ కు చెందిన గొర్రె మేత మేయకుండా అస్వస్థతతో ఉండటంతో డాక్టర్ కు సమాచారం అందియాగా వెంటనే డాక్టర్ నరేష్ శస్త్రచికిత్స చేసి గొర్రె ప్రాణాలను రక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే చర్చకు రండి కబ్జాకారులు ఎవరో తేల్చుదాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



శాయంపేట ,సెప్టెంబర్ 20 (జనం సాక్షి): తనకి వస్తున్న ప్రజాదారణను చూసి ఓర్వలేని కొందరు 40 ఏళ్ల క్రితం తన తండ్రి కొని , కాస్తులో ఉన్న భూమిపై ఇప్పుడు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అన్నారు. గత కొద్దిరోజులుగా తనపై వస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు. ఈ క్రమంలో శనివారం మైలారం చెరువు కట్టపై మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత పది రోజులుగా తనపై వస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. అనుభవం ,అవగాహన లేని వారు బురద జల్లే ప్రయత్నం చేశారని, తాను పట్టించుకోలేదని అన్నారు. కానీ ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన అనుచరుల మాటలు విని మాపై ఆరోపణలు చేయడం తన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మా తండ్రి 40 ఏళ్ల క్రితం కొన్న భూమిపై మాట్లాడే మీరు 2021 లో అధికార బలంతో మీ కుటుంబ సభ్యులు గోవిందాపూర్ శివారులోని 633 సర్వే నెంబర్ లో అతి తక్కువ ధరకు 10-15 ఎకరాల భూమి ఆక్రమించింది వాస్తవం కాదా అన్నారు . మీరు చేస్తే సంసారం ఎదుటివారు చేస్తే వ్యభిచారమా? అని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే చర్చకు రావాలని కబ్జా కారులు ఎవరో తేల్చుదామని సవాల్ విసిరారు.

## పెన్షన్ పెంచాలని వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 20 ( జనం సాక్షి ) : వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు పెన్షన్ పెంచాలని కోరుతూ మండలం లోని తాటికొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారపాక సంపత్ మాదిగ అధ్యక్షతన శనివారం గ్రామపంచాయతీ కార్య దర్శి సత్యనారాయణకు, కారోబర్ సలీం కు వినతి పత్రంఅందజేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షుడు మారపాక సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా చెప్పిన విధంగా వికలాంగులకు 6 వేల రూపాయలు, వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు,నేత,గీత బీడీ కార్మికులకు, ఇతర చేయూత పెన్షన్ దారులకు 4 వేల రూపాయలు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ ఉపాధ్యక్షుడు మారపాక ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శి మారపాక నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు,మాజీ వార్డు సభ్యుడు మారపాక నాగరాజు,అంతపురం ఈశ్వర్, నల్ల ప్రమోదు, ఆశీర్వా దం, బాణాల రాజు,ఆర్ మల్లేష్, ఐలోని వెంకటయ్య తదితరులుపాల్గొన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ ఆధ్వర్యంలో వినతి పత్రం వినతి పత్రం అందజేశారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి**



చిట్యాల సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని నిత్య జీవితంలో అన్వయించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థుల హాజరు, చదువు మీద అవగాహన, అధ్యాపకుల సలహాలు, సూచనలు విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు, సూచనలు వారి అభ్యున్నతి కోసం వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఫిజిక్స్ వాళ్ళ అకాడమీ ద్వారా ఎంసెట్, జేఈఈ మెయిన్స్, నిట్ కోచింగ్ క్లాసులు నిర్వహణ, కళాశాలలో విద్యార్థులకు జరుగుతున్న క్లాసులు, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి స్పోర్ట్స్ కు కేటాయించిన నిధులు, మరమ్మత్తులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చే వచ్చిన నిధుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో జరిగే క్లాసులో పనితీరు, లెక్చరర్ల అంకిత భావం ,పట్టుదల, కృషి విద్యార్థుల పట్ల కళాశాల చూపిస్తున్న శ్రద్ధ గురించి వివరించారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు



శాయంపేట, సెప్టెంబర్ 20( జనం సాక్షి) : శాయంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అంటూ వారికి బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా యూరియా అందివ్వలేని అసమర్ధ ఎమ్మెల్యే ఇదే అదనుగా అక్రమంగా ఇసుక తరలిస్తూ పైసలు దండుకుంటున్నాడు. దీన్ని నిశితంగా పరిశీలిస్తున్న నియోజకవర్గ ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వంగల నారాయణరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మేకల శ్రీనివాస్, మారపెల్లి నందం, మారపెల్లి మోహన్,అరికెళ్ల ప్రసాద్ దైనంపల్లి సుమన్ , కుసుమ శరత్, మేకల వెంకటేశ్వర్లు, వల్పదాసు చంద్రమౌళి,గడిపే విజయ్, కరుణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరగడమే ప్రధాన లక్ష్యం



**ఎస్సై తిరునగిరి వెంకటరంగయ్య సూరి**

**సమాజంలో జర్నలిస్టులదే కీలకపాత్ర...**

మంగపేట సెప్టెంబర్ 20(జనంసాక్షి) : పోలీస్ స్టేషన్ కార్యాలయానికి వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చడమే ప్రధాన లక్ష్యం అని స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై తిరునగిరి వెంకటరంగయ్య సూరి తెలిపారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సైలు సురేష్, శ్రీకాంత్ లతో కలిసి మండల జర్నలిస్టులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు, నేర నియంత్రణలో పత్రిక ప్రతినిధులతో కలిసి పనిచేయాలని వారు కోరారు. జర్నలిస్టులు మండలంలో జరిగే నేరాలు, శాంతి భద్రతులకు హాని కలిగించే పనులను, బెదిరింపులు, నిషేధిత మత్తు పదార్థాలు, పేకాట, వంటి విధి నిర్వహణలో పోలీస్ శాఖకు సహకరిస్తూ కలిసి పని చేయాలని వారు కోరారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయానికి వచ్చే బాధితులు నేరుగా రావచ్చని ఎటువంటి మధ్యవర్తులను తీసుకురానవసరం లేదని వాడు వెల్లడించారు.

## గ్రామం పంచాయతీల వద్ద వికలాంగుల చేయూత పింఛన్‌దారుల ధర్నా



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట శనివారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,నేత,గీత కార్మికులు సహా చేయూత పింఛన్దారులు ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. విహెచ్పిఎస్ నాయకుడు కొండ్ర సత్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్‌ను 6,000కు, వృద్ధులు,వితంతువులు తదితరుల పెన్షన్‌ను 4,000కు పెంచుతామని హామీ ఇచ్చారని,కానీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా పూర్తి వైకల్యం ఉన్న వారికి నెలకు 15,000 పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణలో కూడా పెన్షన్లు పెంచి కొత్త దరఖాస్తుదారులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.